

గ్రామీణ పంచాయతీ రాజ్ అభివృద్ధి ప్రణాళికలపై ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర - నక్కపల్లి : గ్రామీణ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు రెండు రోజులు పాటు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎంపీటీసీ, సర్పంచులకు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వ ర్యంలో ఇన్చార్జిఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు పరివేక్షణలో ఈ శిక్షణ తరగతులు ముగిశాయి. చివరి రోజు శిక్షణా తరగతులు హాజరైన జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి శిక్షణకు హాజరైన సర్పంచులు ఎంపీటీసీలతో గ్రూప్ ఫోటో దిగారు. ఇదే స్ఫూర్తితో పంచాయతీలు అభివృద్ధి విషయంలో పనిచేయాలని సూచించారు డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి ఉన్నారు.

8వ విడతలో 200 మొబైల్ ఫోన్లను రికవరీ : ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఎనిమిదో విడత మొబైల్ రికవరీలో 200 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేసినట్లు ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం బాధితులకు రికవరీ చేసిన సెల్ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం సుమారు 3,500 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 8 విడతల్లో 2,208 మొబైల్ ఫోన్ల ను (సుమారు విలువ రూ.3 కోట్ల, 07 లక్షల రూపాయలు) పోగోట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు.ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, సి.సి.ఎస్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరీ అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీ గారికి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ ఫోన్లు పొందిన బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. మొబైల్ రికవరీ లో విశేష కృషిచేసిన సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ శ్రీమతి కళ్యాణి, ఐటి కోర్ ఎస్సై సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, సి.సి.ఎస్ పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ , తమిళనాడు రాష్ట్రాలు నుండి బాధితుల ఫోన్లను రికవరీ చేసి అందజేశారు.

చలిసింగం రహదారికి కృషి : జనసేన చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర - చోడవరం : రాజధాని అమరావతిలో అసెంబ్లీ వద్ద ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు బుధవారం కలిశారు. చోడవరం నియోజకవర్గంలోని రావికమతం మండలంలో కొండపైన ఉన్న గిరిజన గ్రామమైన చలిసింగంకు తక్షణమే రోడ్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, దశాబ్దాలుగా అపరిష్కృతం గా ఉండి , ప్రతీ ఎన్నికల్లోనూ రాజకీయ నాయకులు ఇస్తున్న నెరవేరని హామీగానే ఉండిపోతున్న ఈ సమస్య గూర్చి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ వారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. చలిసింగం గ్రామం నందు సుమారు 450 మంది నివాసితులు ఉన్నారని , సరైన రహదారి



లేకపోవడం వలన వినాశకరమైన పరిణామాలు తరచూ సంభవిస్తున్నాయని , ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మరియు పిల్లలు వైద్య చికిత్స పొందడంలో జాప్యం కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ,గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉన్నప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయులు సక్రమంగా హాజరుకాకపోవడంతో విద్యాపరంగా వీరికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది అని తెలియచేసారు. చాలా అత్య అవసరమైన ఈ రహదారిని ఏర్పాటు చేయడానికి, పంచాయతీ రాజ్ శాఖ నుండి ఆర్థిక మంజూరుతో పాటు అటవీ శాఖ నుండి అనుమతులు అవసరం కావున వాటి మంజూరు కొరకు అభ్యర్ధించుట జరిగింది. ఈ విషయంలో చలిసింగం గిరిజన ప్రజానీకం పవన్ కళ్యాణ్ పై ఎంతో నమ్మకం పెట్టుకొని ఉంది అని వారికి తెలియచేయడం జరిగింది. ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్ రహదారి నిర్మాణం కోసం అవసరమయిన చర్యలు తప్పక తీసుకొంటామని తెలియచేసారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాపోరు

విశాలాంధ్ర - పరవాడ : జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరు చేపట్టినట్లు ఆ పార్టీ నాయకులరాలు వి.మాణిక్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోనంగి గ్రామంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి ప్రజా పోరు కర పత్రాలను అందజేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి ఇపుడు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నాయని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దుచేయాలని డియాండ్ చేసారు. విశాఖ పాల ధరను తగ్గించి పాడి రైతుల నడ్డివిరిచిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేవరకూ ఉద్యమాలు ఆగవన్నారు. కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, వెంకటలక్ష్మి, లక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

సర్పంచులు, ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండల పరిషత్ కార్యాలయం కార్యాలయం నందు జిపిడిపి యాక్షన్ ప్లాన్ పై సర్పంచులు, ఎంపీటీసీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు మండల పరిషత్తులు అభివృద్ధిపై ప్రణాళికను రూపొందించడంపై సర్పంచులు ఎంపీటీసీలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి పంచాయతీలు మండల పరిషత్తులలో అభివృద్ధి పనులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో పి.పార్థసారథి, ఈఓపిఆర్డిఎస్ వివి.నర్సింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి లాలం శేషు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - యస్. రాయ వరం : మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ద్వాదశి సందర్భంగా స్థానిక బుర్రేశ్వర స్వామి ఆలయం వద్ద గ్రామస్తులు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానం కు భక్తులు వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి బాధ్యత పాలకవర్గాలదే

విశాలాంధ్ర - కోటవురట్ల : గ్రామాల్లో ఆర్థిక వనరులను సమకూర్చుకొని గ్రామాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత పాలకవర్గాలదేనని ఈవో పి ఆర్ డి రఘురాం అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులకు వార్డు మెంబర్లకు పంచాయతీ పాలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి కేటాయించే నిధులతో పాటు స్థానికంగా వనరులను సమకూర్చుకొని పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించవలసిన బాధ్యత సర్పంచ్ తో పాటు పాలకవర్గ%శీ%పై ఉందని ఆయన అన్నారు. ఇంటి పన్ను, నీటి పన్ను, భూమి శిస్తు పన్ను తడి పొడి చెత్త సేకరణ ద్వారా వచ్చే నిధులు, వేలంపాటల ద్వారా సమకూర్చుకునే ఆర్థిక వనరులను ఉపయోగించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమాదేవి, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి చంద్రశేఖర్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

విశాలాంధ్ర - పరవాడ : గ్రామ సమగ్రాభివృద్ధికి దోహదం చేసేలా ప్రణాళికలు రూపొందించాలని పంచాయితీ విస్తరణాధికారి డి.దర్మారావు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై ప్రజా ప్రతినిధులకు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన గ్రామాల అభివృద్ధి, బడ్జెట్ రూపకల్పనలు, సక్రమ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆర్థిక వనరుల సమీకరణ, సొంత ఆదాయ వనరుల అభివృద్ధి వంటి అంశాలను వివరించారు. ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మీ, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి ఆయా పంచాయితీలకు 2025-26 కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులను సమగ్రంగా వినియోగించి పంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఇందులో అత్యవసర పనులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ గణేష్ అన్నారు . బుధవారం స్థానిక క్రైట్స్ జూనియర్ , డిగ్రీ కాలేజ్ లో సంకల్పం అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల ను వాడడం వలన విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వాటి జోలికి వెళ్లవద్దని ఎవరైనా మాదక ద్రవ్యాలు గంజాయి, కొకైన్ వాడినట్లు అయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. సమాచారం తెలియజేయడం కొరకు 9293918196 నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్స్ అడిగర్ల శంకరరావు, విల్లూరి ప్రసాద్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.30 లక్షలు డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా....

- వెలుగు సిబ్బంది, గోవాడ బ్యాంకు అధికారులు కుమ్మక్కై స్వాహా చేశారని ఆరోపణలు ...
- చోడవరం పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - చోడవరం : మండలములోని సింహాద్రిపురం, సబ్బవరపు వారి కల్లాలు, తదితర గ్రామాల్లో డ్వాక్రా మహిళా సభ్యులను మోసగించి వెలుగు వి ఓ ఏ వరలక్ష్మి , సీసీ తాతబాబు బ్యాంక్ అధికారుల సహాయంతో సుమారు రూ 30 లక్షలు వరకు స్వాహా చేశారు. డ్వాక్రా సిఏ, సీసీ గోవాడ బ్యాంకు అధికారుల సహకారంతో స్వాహా చేశారని పలు డ్వాక్రా సంఘాల సభ్యులు చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొన్ని సంఘాలు రుణాలు పక్క దారి, మరి కొందరు సభ్యులకు తెలియకుండానే రుణాలు తో లక్షలాది రూపాయలు స్వాహా చేశారు. విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆ డ్వాక్రా సంఘాల నాయకులు హెచ్చరించారు. భార్య డబ్బులు భర్తకు కూడా ఇవ్వని బ్యాంకు సిబ్బంది డ్వాక్రా మహిళల సొమ్ము వారు లేకుండా ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆ డ్వాక్రా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ చేపడుతున్న అనకాపల్లి డివో, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తవ్విన మట్టి దొంగలపై చర్యలు తీసుకోవాలని పూడిమడక మత్స్యకారులు బుధవారం తహసిల్దార్కు ఫిర్యాదు చేశారు. మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక జగనన్న కాలనీకి ముందు ఉన్న ఉప్పు గల్లీల భూమిలో అక్రమంగా మట్టి తవ్వి హై స్కూల్ నుండి ఒక ప్రైవేటు కంపెనీకి వెళ్లే రోడ్డు విస్తరణకు అక్రమంగా మట్టి తోలుతున్నారన్నారు. పూడిమడకలో ప్రకృతి సంపదను దోచేస్తున్న అధికారులు పట్టించుకోవటంలేదని మండి పడుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వుతున్న అధికారులు ఏం చేస్తున్నారని మత్స్యకారులు ప్రశ్ని స్తున్నారు. ఇప్పటికైనా మట్టి దందాను ఆపాలని, ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి మట్టి దొంగ ఆట కట్టించాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు ఉమ్మిడి అప్పారావు, చేపల శ్రీరా ములు, వాసుపల్లి శ్రీను, చోడిపల్లి అప్పారావు, ఉమ్మిడి జగన్, ఉమ్మిడి సత్తిబాబు తదితరులు ఉన్నారు

జంగాలపల్లిలో 'పొలం పిలుస్తుంది'



విశాలాంధ్ర - మాకవరపాలెం : ఈ రోజు జంగాలపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో తీసుకోవలసిన జాగ్రత్తలు మానిపండు నివారణకు ప్రోపికొనకోల్ 25పర్సంటేజ్ రూపములో వుంటుంది, ఇది ఎకరానికి 200 పిచికారి చేయాలి. మరియు రబీ విత్తనాలు పెసర, మినుము, వేరుశనగ, సెనము ,కావాల్సిన రైతులకి రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవలసినదిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సూర్యనారాయణ, వ్యవసాయ సహాయకులు మహేష్, రాజాబాబు,జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది, వెటర్నరీ అసిస్టెంట్,గ్రామ రైతులు రమణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవస్థ కీలకమైనది పక్కా ప్రణాళిక ఉండాలి : డీపీఓ శిరీష రాణి

విశాలాంధ్ర - నక్కపల్లి : పంచాయతీ రాజ్ వ్యవస్థ చాలా కీలకమైనదని అందుకోసమే ప్రతి పంచాయతీకి అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళిక అనేది అవసరం ఉందని దానికి అనుగుణంగా ఉన్న వనరులకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి పిలుపునిచ్చారు . బుధవారం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు పై పంచాయతీ సర్పంచులు ఎంపిటిసిలకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతి అభివృద్ధి విషయంలో ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతైనా అవసరం అని అన్నారు. ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగిన సర్పంచులు ఎంపీటీసీలు ఆ గ్రామానికి ఎటువంటి పనులు చేపట్టాలి ఎటువంటి అభివృద్ధి పథంలో నడిపించాలి అనేది ముందుగా నిర్ణయిస్తారు. కనుక ఆ విధంగా ప్రణాళికలు ఉంటే అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని ఆ సమన్వయంతో పని చేస్తే ప్రతి పంచాయతీ అభివృద్ధి పథంలో ఉంటాదని అన్నారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల విషయంలో సమన్వయంతో ముందడుగు వేస్తే మంచి ఫలితాలు చూడ్డానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీ తరవున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. అనంతరం కార్యదర్శి నరసింహ రాజు ఏ పద్ధతిలో ప్రణాళికలను తయారు చేసుకోవాలి అనేది విభాగాల వారీగా వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోశల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు తో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో పాటు డిజిటల్ అసిస్టెంట్లు వెలుగు ఈవోలు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం - అనకాపల్లి, రాయచోటి - కడప జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఎంపీ డాక్టర్ సి.ఎం.రమేష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జాతీయ రహదారి 16వ లో రాజమహేంద్రవరం నుంచి అనకాపల్లి వరకు ఉన్న నాలుగు వరుసల రహదారిని ఆరు వరసల రహదారిగా, జాతీయ రహదారి 40 లోని రాయచోటి-కడప రహదారిలో నాలుగు వరసలుగా టన్నెల్ తో కూడిన రహదారి నిర్మాణానికి తాను కేంద్ర ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలు ఆమోదించడం జరిగిందని కేంద్ర రహదారుల, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ వ్రాశారని ఎం.పి. డాక్టర్ సి.ఎం.రమేష్ తెలిపారు.జాతీయ రహదారి బి16 పరిధిలోని అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు కి.మీ.741.255 నుంచి కి.మీ.903.000 సెక్షన్లో నాలుగు వరుసల రహదారిని ఆరు వరుసల రహదారిగా విస్తరింపజేయడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ (డి పి ఆర్) ను సంబంధిత కన్సల్టెంట్ కు అందజేశారని, అదేవిధంగా జతీయ రహదారి 40లో రాయచోటి-కడప కి.మీ.211/500 నుంచి 217/200 సెక్షన్లో నలుగు వరుసల రహదారి టన్నెల్ నిర్మాణం 2024-24 సం. వార్షిక ప్రణాళికలో చేర్చబడిందని, టన్నెల్ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు అవసరం ఉన్నందున, అటవీ శాఖ నుంచి అలైన్మెంట్ అనుమతులు వచ్చిన తరువాత టన్నెల్తో కూడిన నాలుగు వరుసల రహదారి నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టడం జరుగుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారని ఎం.పీ. సి.ఎం. రమేష్ తెలిపారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలి

విశాలాంధ్ర - కె కోటపాడు : ఈ మండలం చౌడువాడ శాఖా గ్రంథాలయ అధికారిని పద్మావతి బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని వారికి అందజేశారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయి అన్నారు. 14వ తేదీ గురువారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం, 15న స్వచ్ఛ భారత్ పై చిత్రలేఖనం, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరు నాగభూషణ్, ఐఎన్జి వెంకట రమణయ్య మొదలైన వారిని స్మరించుకొనుట. 17వ తేదీన వక్తృత్వ పోటీలు సెమినార్లు రచయితల సందేశాలు. 18వ తేదీ సోమవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన, క్విజ్ క్రీడల పోటీలు. 19వ తేదీ మంగళవారం మహిళలకు వివిధ కార్యక్రమాలలో పోటీలు నిర్వహించుట రంగవల్లి అల్లికలు. 20వ తేదీ బుధవారం డిజిటల్ గ్రంథాలయం పై విద్యార్థులకు అవగాహన సామూహిక స్వీయ పఠనం వారోత్సవాలు ముగింపు వేడుకలు జరగబడతాయని ఆమె తెలిపారు.

ధ్రువపత్రాలు ఇప్పించాలంటూ ఎంపీడీవోకు ఫిర్యాదు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తన కూతురు కోసం దరఖాస్తు చేసుకున్న ధ్రువపత్రాలు ఇప్పించాలంటూ మండలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన పెనుమత్స అప్పలనరసమ్మ ఎంపీడీవో జయప్రకాశరావుకు ఫిర్యాదు చేశారు. అప్పలనరసమ్మ మాట్లాడుతూ తన కూతురు కోసం ఈనెల 6వ తేదీన ధ్రువపత్రాలకు వెంకటనగరం గ్రామం సచివాలయంలో దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ధ్రువపత్రాలు తీసుకోవాలని ఆన్లైన్ మెసేజ్ వచ్చినట్టు తెలిపారు. ధ్రువపత్రాలు తీసుకునేందుకు సచివాలయంకు వెళ్లగా ధ్రువపత్రాలు ఇచ్చేందుకు అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపికృష్ణ డబ్బులు అడిగినట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వలేదని తనకు ఇవ్వాల్సిన ధ్రువపత్రాలు డౌన్లోడ్ చేశారని, ధ్రువపత్రాలు అడిగితే ఇవ్వటం లేదని తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో జయప్రకాశరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపికృష్ణ ను పిలిపించి ధ్రువపత్రాలు విషయమై ప్రశ్నించారు. డౌన్లోడ్ చేసిన ధ్రువపత్రాలు వెంటనే అప్పలనరసమ్మకు ఇవ్వాలని ఆదేశించారు.

పాయకరావుపేట మెయిన్ రోడ్డు మార్జిన్ ఆక్రమణలు తొలగింపునకు చర్యలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పాయకరావుపేట మెయిన్ రోడ్డు మార్జిన్ ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. బుధవారం పంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ గారా ఉషశ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెయిన్ రోడ్డు ఇరు పక్కల ఆక్రమణలు పెరిగిపోయాయని రోడ్డు చివరి భాగం నుంచి ఎనిమిది అడుగుల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని పాలకవర్గం తీర్మానం చేసింది. అలాగే పట్టణంలో వేసిన లేఅవుట్లలో పంచాయతీ స్థలాలు గుర్తించి, వాటిని రక్షించాలని, ఆ స్థలాల్లో మొక్కలు నాటాలని పాలకవర్గం తీర్మానం చేసింది. పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని, తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి సిహెచ్.ఆర్.కే.వర్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయండి : ఎంపీడీవో సత్యనారాయణ

విశాలాంధ్ర - యస్. రాయవరం : గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అనే కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ లో భవిష్యత్తులో చేయవలసిన అభివృద్ధి, ఆదాయం తదితర అంశాల పై చర్చించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల ఎఈ దుర్గ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఎన్నికల పై అవగాహన సదస్సు : మండల పరిషత్ కార్యాలయంలో సాగునీటి ఎన్నికల పై మండల పరిధిలోని అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె.రమేష్ బాబు, ఎంపిడిఓ సత్యనారాయణ, ఇరిగేషన్ ఎఈ బాను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ముందడుగు వేస్తున్న పోలీసులు.. జాతీయ రహదారిపై అవగాహన బోర్డులు

విశాలాంధ్ర - నక్కపల్లి : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో స్థానిక పోలీసులు పెద్ద ఎత్తున ప్రచార నిర్వహించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. సిఐ కే. కుమార స్వామి నేతృత్వంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు వహించాలి అనే విషయంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు దారిపొడిగిన సర్కిల్ పరిధిలో ప్రత్యేకమైన బోర్డులను ఏర్పాటు చేశారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, బైక్ పై ప్రయాణం చేసేవారు వేగవంతమైన ప్రయాణం మానుకోవాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, హెల్మెట్ ధరించాలని, ఆటో డ్రైవర్లు పరిమితిని మించి ఎక్కువ మందితో వాహనం నడపరాదని, జాతీయ రహదారి పైన రోడ్లు దాటేటప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయం పైన, చిన్నారులకు వాహనాలు ఇవ్వకూడదని, ఇటువంటి సంఘటన పైన ఈ బోర్డులో చిత్రాల రూపంలో తయారుచేసి వాటిని వాహనదారులకు అవగాహన కలిగించే విధంగా ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై సిఐ కె .కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఈ బోర్డులను ఎస్సై సన్నీ బాబు సారథ్యంలో ఏర్పాటు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బంగారి, వెంకట్రావు, కిషోర్ లతోపాటు కానిస్టేబుల్ రమేష్ ,హోమ్ గార్డ్ రెడ్డి, రాజు ఉన్నారు.

సీఎం దృష్టికి మాడుగుల నియోజకవర్గ సమస్యలు

విశాలాంధ్ర - మాడుగుల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం అమరావతిలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గ వెనుకబడితనం గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లి మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి కోసం చేయాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా మాడుగుల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తామని మాట ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

కొత్తూరులో మంచినీటి నీటి కుళాయి ప్రారంభం

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సొంత గ్రామమైన కొత్తూరు గ్రామంలో గుమ్మడమ్మలు అమ్మవారి ఆలయ సమీపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సుమారు రూ.5లక్షల రూపాయలతో జల జీవన్ మెషిన్ లో భాగంగా ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయి నియోజక వర్గ ఎమ్మెల్యే విజయ్ కుమార్ అసెంబ్లీ సమావేశాలకు హాజరైనందున ఆయన తండ్రి సుందరపు సత్య నారాయణ చేతుల మీదగా బుధవారం నాడు ప్రారం భించారు. ఈ సందర్భంగా సుందరపు సత్యనారాయణ మాట్లా డుతూ తన కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే విజయ్ కుమార్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చి తంగా అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా కూటమి నాయకులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు

విశాలాంధ్ర - అనకాపల్లి : జీవీఎంసీ 84 వార్డ్ పరిధిలోగల కొండ కొప్పాకలో జిల్లా పరిషత్ పాఠశాల నందు చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్, మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ దినపత్రిక సంపాదకులు విల్లూరి వెంకటరమణమూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ - క్రిష్ ఐకాన్ హాస్పిటల్స్, మోషన్ ఐ కేర్ స్కూల్ హెల్త్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నందు వైద్యులు పాల్గొని 323 మంది విద్యార్థులకు పైగా హెల్త్ చెకప్ నిర్వహించి అవసరమైన విద్యార్థులకు ఉన్నత వైద్యానికి విశాఖ డైరీ నుండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఇందులో ప్రధానంగా గుండెకు సంబంధించిన టు డి ఈకో టెస్ట్, సంబంధిత గుండె పరీక్షలు పిల్లల గుండెని పనులు డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ ప్రజ్ఞ, డెంటల్ వైద్యులు ఆకాష్, విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ ఈ. సాయి కృష్ణ, జీవి వాణి, వై కుమారి, విద్యార్థులకు అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ కార్యదర్శి శ్యాం ప్రసాద్, రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ దినపత్రిక సంపాదకులు విల్లూరి వెంకటరమణమూర్తి చేదుల మీదగా ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న విద్యార్థులకు జూనియర్ సీనియర్ విభాగాలకు చెందిన విద్యార్థులకు జ్ఞాపకను అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోనూ ఇటువంటి మెడికల్ క్యాంపులో నిర్వహించి పోష్టాహార లోపాల వల్ల వచ్చే ఇబ్బందులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు ఎప్పుడు ఎలా చూసుకోవాలో అవగాహన పెంపొందించాలన్నారు. ఇటువంటి మెడికల్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుత సాంకేతిక విధానంపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడం చాలా అవసరం అన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు స్వచ్ఛంద సంస్థ పిరాట్ల నరసింహమూర్తి ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, విద్యార్థులకు లడ్డు పంపిణీ చేశారు. హ్యూమన్ రైట్స్ కమిషన్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వి ఎస్ సుమమణి, ఇతర ఉపాధ్యాయులు, హ్యూమం రైట్స్ మహిళా విభాగ నీలకంత సంతోష్ లక్ష్మి, తాటిపాక లక్ష్మి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోసూరు మోహన్ రావు, గ్రామ పెద్దలు వానపల్లి బాబురావు, నెట్టం నాగేశ్వరావు, బి మురళీధర్, గిరి పాల్గొన్నారు.

సఖి కార్యక్రమాలను కొనసాగించాలి : రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ కార్యదర్శి ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పోషణ ఆరోగ్యం, సామజిక, ఆర్థిక విద్యా సూచికలను మెరుగుపరిచే లక్ష్యంతో 2022 లో తాను ప్రారంభించిన సఖి నేడు మంచి ఫలితాల నివ్వడం ఆనందంగా ఉందని, ఈ కార్య క్రమాలను జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా కొనసాగించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ కార్యదర్శి ఎ.సూర్యకుమారి తెలిపారు. చిన్న మొక్క వేసిన తాను నేడు వాటి ఫలాలను చూసి గర్వపడుతున్నానని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలను కొనసాగిస్తూ బాలుర కోసం కూడా సఖి వంటి గ్రూప్ లను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ను కోరారు. సఖి పై నిర్వహించిన సదస్సులో బుధవారం కార్యదర్శి సూర్యకుమారి వర్చువల్ గా పాల్గొని ప్రసంగించారు. కౌమార దశ లోనే పిల్లలకు నైతిక విలువలను నేర్పించాలని, ప్రస్తుత సోషల్ మీడియా పరిణామాల దృష్ట్యా యువతకు సోషల్ మీడియా వలన కలిగే నష్టాలను అర్థం అయ్యేలా వివరించాలని తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ లో హాస్టల్స్ లో సఖి బృందాలను ఏర్పాటు చేసి ఇతరుల పట్ల మర్యాదగా ఉండడం , డ్రగ్స్ కు దూరంగా ఉండడం , ప్రకృతి ని ప్రేమించడం తదితర అంశాల పై అవగాహన కలిగించాలన్నారు. యువత కు స్వయం ఉపాధి అవకాశాల పై కూడా అవగాన కలిగించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల యునిసెఫ్ చీఫ్ డా.జెలాలెం మాట్లాడుతూ యువత భారత దేశ భవిష్యత్తు యని, భవిష్యత్తు లో శక్తి అంత యువతదేనని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా మిగిలిన జిల్లాలకు మార్గదర్శకం కావాలని, సఖి కార్యక్రమాలు రాష్ట్రమంతటికీ విస్తరించాలని తెలిపారు. సఖి ద్వారా అనేక సవాళ్ళను ఎదుర్కోనవచ్చునని, ముఖ్యంగా ట్రాఫికింగ్ , బాల్య వివాహాలు, తదితర సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందని అన్నారు. భవిష్యత్తును రక్షిద్దాం, సురక్షిత జీవితాన్ని పొందుదాం అని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ 2022 లో అప్పటి జిల్లా కలెక్టర్ సూర్య కుమారి గారు ప్రారంభించిన సఖి కార్యక్రమాన్ని జిల్లాలో కొనసాగిస్తామని, త్వరలో అన్ని శాఖల తో సమన్వయ (కన్వర్జెన్స్) సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇది మంచి కార్యక్రమమని, రెండేళ్లలో సుమారు వెయ్యి గ్రూప్ లు లబ్ది పొందాయని, వీటిని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తొలుత కల్లెక్టరేట్ లో మొదటి అంతస్తు లో డ్వామా కార్యాలయం ప్రక్కన జిల్లా కలెక్టర్ సఖి కార్నర్ ను ప్రారంభించారు. యువతకు సంబంధించి అన్ని విషయాలను తెలుసుకోడానికి ఈ సఖి కార్నర్ ఒక వనరుల కేంద్రంగా ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే సఖి కార్యక్రమాల విజయాలను ప్రదర్శించడానికి, శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధికి ఒక వేదిక గా ఉపకరిస్తుందని అన్నారు.అనంతరం కలెక్టరేట్ నుండి సఖి బృందాల వారితో నిర్వహించిన రాలీ ను జెండా ఊపి కలెక్టర్ తదితరులు ప్రారంభించారు. అనంతరం కామాక్షి నగర్ వద్ద నున్న ప్రైవేటు భవనం లో సఖి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు లో సఖి బృందాలలో నున్న బాలికలను , మహిళా పోలీస్ , ఐ.సి.డి.ఎస్ సిబ్బందిని తదితరులను సత్కరించారు. డాన్స్ అండ్ మోడలింగ్ లో జాతీయ స్థాయి లో ప్రతిభ చూపి స్తున్న రితిష్ రాజ్ ను ఈ సందర్భంగా అభి నం దించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డా. వి.ఎన్.ఎస్. అనిల్ కుమార్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పా రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ హిమ బిందు, ఐ.సి.డి.ఎస్ పి.డి. శాంత కుమారి, డి.ఎం.హెచ్.ఓ డా. రాణి, నేచర్ స్వచంద సంస్థ ప్రతినిధులు , పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక అమలుపై శిక్షణ

విశాలాంధ్ర - మాకవరపాలెం : గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై మాక వరపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహనా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు బుధవారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో సీతా మాలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పంచాయతీలకు వచ్చే నిధులతో ఏ విధమైన అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు తయారీలో సర్పంచ్ తో పాటు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మంగ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌కు తనిఖీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు ఆరా తీశారు. ఈ మేరకు మాకవరపాలెం పీహెచ్సీ పరిధిలో జీ.కోడూరు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను బుధవారం ఈ టీం పరిశీలించింది. ఈ సందర్భంగా క్లినిక్ పరిధిలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు, వారు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలతో మాట్లాడారు. వైద్యాధికారి సీతారామలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం వద్ద సీపీఎం ప్రజా పోరు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోనీ గ్రామ సచివాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సి.పి.ఎం. ప్రజా పోరు నిరసన కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి సి.పి.ఎం. పార్టీ ప్రజా పోరు కార్యక్రమం ద్వారా ప్రచారం నిర్వహిస్తూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు అరికట్టాలని, ఉచిత ఇసుక విధానాన్ని గత 20 సంవత్సరాలు క్రితం ఏ విధంగా అమలు చేసేవారో అదే విధంగా ఇప్పుడు కూడా అమలు చేయాలని, మద్యం షాపులు మూసివేయాలని, ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచవద్దని, రైతాంగాన్ని ఆదుకోవాలని, పాడి రైతులకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ విధానాన్ని మానుకోవాలని, జమిలి ఎన్నికలు విధానాన్ని అమలు చేస్తామన్న ఆలోచన మానుకోవాలని, తదితర డిమాండ్లతో నిరసన తెలియజేస్తూ సచివాలయ సిబ్బంది కి వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఎం.సత్తిబాబు, ఎన్. నాగరాజు, బెన్నయ్య, ఎస్.కె రెహమాన్, బి. నూకరాజు, కె. అప్పలనాయుడు, సన్యాసినాయుడు, ఎం. అప్పారావు, ఎం. అప్పల సోమ నాయుడు, ఎన్. అప్పారావు, ఆర్. బలరాం ,బి. అప్పారావు ,ఎస్ .గోవిందా, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ముద్దాయికి కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా, చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దిబ్బపాలెంలో2013, అక్టోబర్ నెలలో నమోదైన గంజాయి కేసులో నిందితుడు తాడి రాజు పై చోడవరం 9వ అదనపు సెషన్స్ జడ్జి కోర్టు బుధవారం తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2013 అక్టోబర్ 13 న మధ్యాహ్నం 03.00 గంటల సమయంలో చీడికాడ ఎస్సై కి రాబడిన సమాచారం మేరకు ఎస్సై డి.విశ్వనాథం సిబ్బందితో మధ్యాహ్నం 03.00 గంటలకు చీడికాడ మండలం, కట్టువాని అగ్రహారం, రాజాం బ్రిడ్జి దగ్గరలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ టి డబ్ల్యూ 2001 నెంబర్ గల ఆటో లో ఐదు మూటలుతో 90 కేజీల గంజాయి ఉండగా చీడికాడ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తు పూర్తి చేసిన ఎస్సై డి.విశ్వనాథం న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసును జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరపగా, తదువరి విచారణ పూర్తయిన తర్వాత చోడవరం 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కె.రత్న కుమార్ ముద్దాయి అయిన తాడి రాజు కు 10 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జరిమానా రూ.1,00,000/- కట్టని ఎడల మరో రెండున్నర సం.,ల జైలు శిక్ష విధించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పి.పి ఉగ్గిన వెంకట్రావు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవ కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, దర్యాప్తు అధికారి అప్పటి. ఎస్సై డి.విశ్వనాథం ను మరియు వాదనలు వినిపించిన పీ.పీ ఉగ్గిన వెంకట్రావు గారిని, చీడికాడ పోలీస్ సిబ్బందిని మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది కి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా పోరు క్యాంపియన్

విశాలాంధ్ర - చోడవరం : ప్రజా సమస్యలు పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి జిల్లా చోడవరంలో క్యాంపెయిన్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు మీటర్లు బిగింపు, ప్రయత్నాలు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామ న్నారు, అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు పేరుతో ఇంటింటా ప్రచార కార్యక్రమం లో బాగంగా మండలంలో వెంకన్నపాలెం, దుద్దుపాలెం, నరసయ్య పేట, కోట వీధి, శివాలయం వీధి కరపత్రాలు ఇచ్చి ప్రచారం చేసారు. నవంబర్ 14వ తేదీన చోడవరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయవలసిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేసారు.

అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వాలంటర్ టీచర్ కి ట్రెనింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో బి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ అనేక కారణాలతో బడికి వెళ్లే వయసులో చదువుకోలేక పోయిన 15 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారి అందరికీ చదవడం,రాయడం నేర్పించుటమే ఈ కార్యక్రమం ఉద్దేశం.డి ఎల్ డి ఓ హేమసుందర్ మాట్లాడుతూ ప్రతి 10 మంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ టీచర్ నేర్పించాలని అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ మన మండలంలో 1830 మంది అభ్యాసకులకు 10 మందికి ఒకరు చొప్పున మండలంలో మొత్తం 170 మంది వాలంటీర్ టీచర్ ని గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పి నారాయణరావు, ఎంఈఓ పి రామారావు,ఎంఈఓ-2 డి అప్పన్న, ట్రెనర్ పి లక్ష్మణరావు,మండల సమైక్య అధ్యక్షులు వెంకటలక్ష్మి, రాజేశ్వరి,ఏపీవో లక్ష్మి,ఏపిఎం గీత, సీసీలు,స్వచ్ఛంద వాలంటీర్ టీచర్స్ పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా జననీ సెషన్ కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయనగరం వ్యాప్తంగా జననీ సెషన్ కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా నిర్వ హిస్తున్నారు. 1 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడమే లక్ష్యంగా ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు కృషి చేస్తున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాల మేరకు అన్ని సచివాలయాల పరిధిలో 1 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించడం, వారందరికీ క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయడం చేపడుతున్నారు. ప్రతి బుధ, శనివారాలలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి టీకాలను వేస్తారు. ఇందులో భాగంగా ఈరోజు వివిధ సచివాలయాల పరిధిలో జననీ సెషన్ కార్యక్రమాన్ని చేపట్టి అందరికీ టీకాలను వేశారు.

యుద్ధ ప్రాతిపదికన ఫౌంటెన్‌ల మరమ్మతులు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయనగర అందాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఫౌంటెన్ ల మరమ్మత్తులను నగర పాలక సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రధాన జంక్షన్ల లో ఏర్పాటు చేసిన కొన్ని ఫౌంటెన్లకు మరమ్మతులను చేపడుతూ మళ్లీ వినియోగం లోకి తీసుకొస్తున్నారు. కార్పొరేషన్ గా రూపాంతరం చెందిన తర్వాత వివిధ ప్రాంతాలలో ఫౌంటెన్లు, ప్రధాన జంక్షన్లు అభివృద్ధి చెందాయి. అయితే కొన్నిచోట్ల ఫౌంటెన్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో మరమ్మత్తులకు గురయ్యాయి. ఈ పరిస్థితిని కమిషనర్ తన క్షేత్రస్థాయి పర్యటనలో గమనించి వెంటనే వాటి మరమ్మత్తులను సరిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. దీంతో యుద్ధప్రాతిపదికన ఫౌంటన్ల మరమ్మత్తులు చేపడుతున్నారు. ఎం.ఆర్ కళాశాల సమీపంలో ఉన్న బుద్ధుని విగ్రహం వద్ద ఫౌంటెన్ మరమ్మతులను చేపట్టారు. అలాగే మిగిలిన చోట్ల కూడా ఫౌంటెన్లు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని సిబ్బంది తెలిపారు.

వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో మురకాడ,మూలజంప గ్రామాలలో బుధవారం నాడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికార్లు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సి.సుమంత మాట్లాడుతూ వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని పంటను ఊడ్చే ముందు లోతు దుక్కి చేసి ట్రైకోడెర్మా విరిడి అనే శీలింద్రాన్ని పశువుల ఎరువుతో భూమిలో కలియదున్నటం ద్వారా గత పంటకు సంబంధించి పురుగుల అవశేషాలు,తెగుళ్ల వ్యాప్తి చేసే శీలింద్రాలు సమూలంగా నాశనమవ్వడంతో పాటుగా దిగుబడి పెరుగుతుందన్నారు. మూలజంప గ్రామంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించకుండ చాలా సంవత్సరాలుగా విశ్వామిత్ర అనే చెరకు రకాన్ని సాగు చేస్తున్నందున దిగుబడి గణనీయంగా తగ్గడంతో మేలు రకాలైన 2009-ఎ-107 లేదా 2010-ఎ-229 సాగు చేసుకోవాలని సూచించారు. క్షేత్ర పరిశీలనలో చెరకుతోటలో కొరడా తెగులు గమనించి,తెగులు సోకిన భాగాన్ని కత్తిరించి కవరులో కట్టి దూరంగా పారవేయాలని సూచించారు.నివారణకు ప్రోపికోనజోల్ 1మి.లీ.లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అదేవిధంగా పొటాష్ థాతు లోప నివారణకు ఎకరానికి 10 కేజీ లు పొటాష్ వేయాలని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థాన సీనియర్ శాస్త్రవేత్త డా.వి.చంద్రశేఖర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యమ్.పి.ఇ.ఓ రామారావు, వివిఎ సరోజిని,ఎహెచ్ఏ లు చిట్టిబాబు, నాగేశ్వర రావు కనకరత్నం,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కుమారి, రైతులు పాల్గొన్నారు.

అలరించిన వేణుగానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా బుధవారం పట్టణంలోని టిటిడి ప్రాంగణంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయం లో అర్చకులు కులు పాణంగిపల్లి నరసింహా చార్యులు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. శ్రీ వేంకటేశ్వర ఆధ్యాత్మిక భక్తి మండలి వేదికపై ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయులు కొండేటి వెంకటరావు చే వేణుగానం జరిగింది. శాస్త్రీయ సంగీతకీ ర్తనలు, అన్నమయ్య సంకీర్తనలు వేణువు పై పలికించి భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారుని గురువు సునాదవేణు వాద్య ప్రవీణ ను కళాకారులు వెంకటరావు సత్కరించారు.

పర్యాటక ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, విఎంఆర్డిఏ కమిషనర్

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో పర్యాటకాభివృద్ధికి సహకారం అందించాలని వీఎంఆర్డిఏ కమిషనర్ కె.ఎస్ విశ్వనాథన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. కమిషనర్ తో కలిసి తాటిపూడి రిజ ర్వాయర్ ను బుధవారం సాయంత్రం కలెక్టర్ పరిశీ లించారు. అనంతరం రిజర్వాయర్ కు అవతలి వైపు దిగువ కొండవర్తి పంచాయితీ పరిధిలో ఉన్న అతిథి గృహాలను సందర్శించారు. పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలపై చర్చించారు. అభివృద్ధికి ప్రణాళికలు రూ పొందించాలని నిర్ణయించారు. ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖాధికారి ప్రసూన, సీపీఓ పి. బాలాజీ, ఆర్డివో డి.కీర్తి, తాసిల్దార్ నీలకంటేశ్వర రెడ్డి, వీఎంఆర్డిఏ, ఇరిగేషన్, అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరు

విశాలాంధ్ర - మునగపాక : పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని,ట్రూ అప్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలు పెంపు ప్రతిపాదనలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మునగపాక మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సిపిఎం "ప్రజా పోరు" ప్రచారం మునగపాకలో నిర్వహించారు. దీనిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి శ్రీనివాసరావు,మండల నాయకులు ఎస్.బ్రహ్మాజీ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచి ప్రజలపై భారాలు వేయటం తగదని6 కౌలు దారులకు కౌలు కార్డులు, రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల విశాఖ డెయిరీ తగ్గించిన ఆవుపాల రేట్లు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మునగపాక గ్రామంలో షాపులు, ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరు కోసం ప్రజలందరికీ వివరించారు.ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనల్లో భాగంగా మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా మాకిరెడ్డి

విశాలాంధ్ర - జామి : కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా జామి మండలం, రామయ్య పాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి శ్రీలక్ష్మిని ప్రభుత్వం నియమించింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతగా, స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అనుచరురాలుగా ఉన్న శ్రీలక్ష్మికి డైరెక్టర్ పదవి రావడం పట్ల నియోజకవర్గంలోని టిడిపి వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తనను ఈ పదవికి ఎంపిక చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె. రాంప్రసాద్ కి కృత జ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీలక్ష్మి తెలిపారు.

సర్పంచులు ఎంపీటీసీలకు శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం : పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జి.పి.డి.పి) 2025-26 రూపొందించి అమలు చేసే విషయములో మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల కు, సర్పంచులకు మండల బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయులు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

జనాభా నిష్పత్తి ప్రకారము నిధులేవి : చిట్టిబాబు, డిబిఎస్‌యు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : దళిత బహుజన శ్రామిక యూనియన్ దళిత ఆర్థిక అధికార ఆందోళన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2024-25 పై దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట ప్రకారము జనాభా నిష్పత్తి ప్రకారం ఈ బడ్జెట్లో నిధులు కేటాయింపులు లేవని తెలియజేశారు. మొత్తం వార్షిక బడ్జెట్ 2,94,427 కోట్లు లో డెవలప్మెంట్ వ్యయం 1,62,476 కోట్లు కాగా ఇందులో ఎస్సీ లకు జనాభా నిష్పత్తి(16.4%) ప్రకారం 26 వేల 646 కోట్లు కేటాయించాల్సి ఉండగా 18,497 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. ఇది గత ఏడాది బడ్జెట్ కంటే రెండువేల కోట్లు తగ్గాయి. ఎస్టీ జనాభాకు (5.3%) అనుగుణంగా 8,611 కోట్లు కేటాయించాల్సి ఉండగా 7,517 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. ఫలితంగా ఈ వార్షిక బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలు సుమారు 9,203 కోట్ల నష్టపోయారన్నారు. మరో ప్రక్క ఎస్సీలకు కేటాయించిన కాంపోనెంట్ నిధుల్లో 18,497 కోట్లలో 6781 కోట్లు (4.2%), మాత్రమే నేరుగా ఉపయోగపడే పథకాలకిచ్చి, నేరుగా ఉపయోగపడని పథకాలకు 11716 కోట్లు (4.2%) కేటాయించడం, ఎస్టీలలో 7557 కోట్లలో నేరుగా ఉపయోగపడే పథకాలకు 2198 కోట్లు (1.4%)మాత్రమే కేటాయించి నేరుగా ఉపయోగపడని పథకాలకు రూ.5359 కోట్లు కేటాయించడం వలన దళిత ఆదివాసీల సమగ్ర అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. బడ్జెట్ కేటాయింపులలో ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్ఫూర్తి కొరవడిందన్నారు.గత ప్రభుత్వము దళిత ఆదివాసీలకు ఉపయోగపడే స్కీములను తీసేసిన వాటిని తిరిగి పునరుద్ధరించుటకు తగిన చర్యలు లేకపోగా అంబేద్కర్ ఓవర్సీస్ నిధికి, ఎన్టీఆర్ విద్యోన్నతి పథకమునకు, కులాంతర వివాహాల ప్రోత్సాహానికి నిధుల కేటాయింపు అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్ట అమలుకు 62 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకోవడం చాలా బాధాకరమని 2022-2023 సం. లెక్కల ప్రకారం సుమారు 5 వేల అట్రాసిటీ కేసుల నమోదు కాగా అందులో వేలాదిమంది బాధితులకు సాక్షులకు నష్టపరిహారం పునరావాసం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పుడు కేటాయించిన 62 కోట్లు నిధులు సరిపడినంతగా లేవు. ఉన్నత విద్యకు నిధులను పెంచాలని దళిత ఆదివాసి లకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకం రాష్ట్ర వాటా కలిపి నిధులను పెంచే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలలో విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు నిర్దిష్టమైన పథకాలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై జరిగే చర్చలలో ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై దృష్టిని కేంద్రీకరించి బడ్జెట్ను సవరించి దళిత ఆదివాసీలకు సామాజిక, ఆర్థిక ఆర్థిక అభివృద్ధికి నిర్దిష్ట చర్యలు తీసుకొని, బడ్జెట్ కేటాయింపులు సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పీరుబండు సత్యవతి, యందవ పోలయ్య , శ్రామిక మహిళా జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మొందూరు రాజు, మొందూరు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంధాలయం వారోత్సవాలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో తెర్లాం శాఖా గ్రంధాలయంలో జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వ తేది వరకు జరుగును. 14న బాలల దినోత్సవం, 15 న మాదక ద్రవ్యాల పై అవగాహన , పుస్తక పఠనం ప్రాముఖ్యత పై అవగాహన, 16 న గ్రంధాలయం ఉద్యమ ప్రముఖులను స్మరించుకునే కార్యక్రమాలు, 17 న కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18వ తేది న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు, 19వ తేది న మహిళలు కు వివిధ అంశాల్లో పోటీలు,20 వ తేదిన విలవ్ రీడింగ్ జాతీయ వారోత్సవాలు ముగింపున విద్యార్థి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది అని స్థానిక గ్రంథాలయం అధికారి సి.హెచ్.కృష్ణ మూర్తి తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలోని జీకోడూరులో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంజూరు చేసిన నిధులతో గ్రామంలోని లంక తాతారావు ఇంటి దగ్గర నుంచి అంకారెడ్డి బోర్ వరకు ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు టిడిపి నేత మల్ల జయబాబు తెలిపారు.